# బిఎస్ఎన్ఎల్ యూనియన్ల/అసోసియేషన్ల పిలుపు

- ***బిఎస్ఎస్ఎల్ ఆదాయం పెంపుదలకు 10.2.2017 నుండి 31.3.2017 వరకు ప్రతి రోజు ఒక గంట అదనముగా పని చేయండి***
- ***బిఎస్ఎస్ఎల్ పరిరక్షణ డిమాండ్స్ పై 9.3.2017 న రాజ్ భవన్/కలెక్టరేట్స్/డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేటు వద్దకు ప్రదర్శనలు***

ఢిల్లీ లో 6.2.2017న బి ఎస్ ఎన్ ఎల్ యూనియన్ల/అసోసియేషన్ల సమావేశం ఎన్ ఎఫ్ టి ఈ సెక్రెటరీ జనరల్ కా. చందేశ్వర్ సింగ్ అధ్యక్షతన జరిగింది. సమావేశం కన్వీనరు మరియు బిఎస్ఎన్ఎల్ఈయు జనరల్ సెక్రెటరీ కా.పి.అభిమన్యు చర్చనీయాంశాలను వివరించారు. ఎస్ఎన్ఈఏ, ఏఐబీఎస్ఎన్ఎల్ఈఏ, సేవా, బిటిఈయు, బిఎస్ఎన్ఎల్ఎంఎస్, టెపు, మరియు బిటియు ల జనరల్ సెక్రెటరీలు/ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సమావేశం లో ఈ క్రింది నిర్ణయాలు తీసుకున్నారు:

1. **10.2.2017 నుండి 31.3.2017 వరకు ప్రతిరోజు ఉద్యోగులందరు ఒక గంట అదనముగా పని చేసి మెరుగైన సేవలు మరియు మార్కెటింగ్ ద్వారా బి ఎస్ ఎస్ ఎల్ ఆదాయాన్ని మరింత పెంచాలి:**

బి ఎస్ ఎన్ ఎల్ నష్టాలను నివారించి లాభాల బాట పట్టించేందుకు మేనేజిమెంటుతో పాటు ఉద్యోగులుగా మనము గతం కన్నా ఎక్కువగా మనము ప్రయత్నిస్తున్నాము. "సర్వీస్ విత్ ఏ స్మైల్" తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నందున బిఎస్ఎన్ఎల్ ఆదాయం క్రమముగా పెరుగుతున్నది. 2014-15 లో బి ఎస్ ఎన్ ఎల్ కు వచ్చిన నికర నష్టం రు. 8234 కోట్లని 2015-16 లో రు.3880 కోట్లకు తగ్గించగలిగాము. 2015 ఏప్రిల్ నుండి డిసెంబరు వరకు బిఎస్ఎన్ఎల్ కు సర్వీసులపై వచ్చిన ఆదాయం రు.18314.90 కోట్లు కాగా 2016 ఏప్రిల్ నుండి డిసెంబరు వరకు 19379.60 కోట్లు వచ్చి, 5.8 శాతం పెరుగుదల సాధించగలిగాము. ఇంతేగాక 2015 ఏప్రిల్ నుండి డిసెంబరు వరకు వచ్చిన నికర నష్టం రు. 6121 కోట్లు కాగా 2016 ఏప్రిల్ నుండి డిసెంబరు వరకు ఈ నష్టాన్ని రు.4890 కోట్లకు తగ్గించగలిగాము. 2016-17 లో బిఎస్ఎన్ఎల్ కు నష్టాన్ని నివారించేందుకు లేదా గత సంవత్సరం కన్నా మరింతగా తగ్గించేందుకు ప్రయత్నం చేయాలి. 1.1.2017 నుండి జరగాల్సిన వేతన సవరణ లో మనకు మంచి ప్రయోజనం లభించాలంటే బిఎస్ఎన్ఎల్ కు నష్టాల్ని మరింత తగ్గించి లాభాల బాట పట్టేలా చేయాలి. జనవరి నుండి మార్చి వరకు సాధారణముగా ఏ సంస్థకయినా ఆదాయం మరింతగా పెరుగుతుంది. రిలయన్స్ జియో తో పోటీ వలన, నోట్ల రద్దు వలన ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులను అధిగమించి బి ఎస్ ఎన్ ఎల్ తన ఆదాయాన్ని పెంచుకోవాల్సి వుంది.

ఇందుకోసం మరింత పట్టుదలతో, చొరవతో ఉద్యోగులు పని చేయాలి. కాబట్టి బిఎస్ఎన్ఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ మరియు ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులందరూ 10.2.2017 నుండి 31.3.2017వరకు ప్రతి రోజు అదనముగా ఒక గంట పని చేయాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది.

2. **బిఎస్ఎన్ఎల్ ను కాపాడేందుకు ఈ క్రింది డిమాండ్స్ అమలు కోసం 9.3.2017న రాజ్ భవన్/కలెక్టరేట్/డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ కార్యాలయాలకు ప్రదర్శనలు నిర్వహించాలి:**

***ఎ) బి ఎస్ ఎన్ ఎల్ ను వ్యూహాత్మక అమ్మకానికి పెట్టాలని నీతి ఆయోగ్ చేసిన సిఫార్సు అమలుపై ప్రధానమంత్రి కార్యాలయం డి ఓ టి కి రాసిన లేఖను ఉపసంహరించాలి***

బిఎస్ఎన్ఎల్ మరియు ఐటిఐ ల పై మూసివేత/ రాష్ట్రాలకు బదలాయింపు/ పరిస్థితి పై నిర్ణయం తదితర చర్యలు తీసుకోవాలని నీటి ఆయోగ్ చేసిన సిఫార్సుల అమలు ఎంతవరకు వచ్చిందో 1.1.2017 లోగా తెలియజేయాలని ప్రధాన మంత్రి కార్యాలయం 30.12.2016న టెలికాం డిపార్ట్మెంటు సెక్రెటరీకి లెటరు రాసింది. బిఎస్ఎన్ఎల్ ను వ్యూహాత్మక అమ్మకం ద్వారా ప్రయివేటు పరం చేసే ఆలోచన దీని వెనక వున్నది. ఈ ప్రతిపాదనను బిఎస్ఎన్ఎల్ యూనియన్లు, అసోసియేషన్లు అన్నీ వ్యతిరేకిస్తున్నాయి. బి ఎస్ ఎన్ ఎల్ 100 శాతం ప్రభుత్వ రంగ సంస్థ గా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాయి.

**బి) సబ్సిడియరి టవర్ కంపెనీ ఏర్పాటు ను విరమించాలి:** బిఎస్ఎన్ఎల్ నుండి టవర్సును విడగొట్టి ఒక సబ్సిడియరి టవర్ కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వము తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నది. ఇది జరిగితే తన టవర్సు కే తాను అద్దె చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడి బిఎస్ఎన్ఎల్ పై మరింత భారం పడుతుంది. బిఎస్ఎన్ఎల్ ను ముక్కలు చేసి ప్రయివేటు పరం చేసే కుట్రలో ఈ టవర్ కంపెనీ ఏర్పాటు ఒక భాగం. కాబట్టి ఈ ప్రయత్నాన్ని ప్రభుత్వము విరమించాలి.

**సి) బి ఎస్ ఎన్ ఎల్ కు 4జి స్పెక్ట్రమ్ ను ఉచితముగా కేటాయించాలి:** రిలయన్స్ జియో వచ్చిన తరువాత డేటా కి చార్జి వసూలు చేసి వాయిస్ కాల్స్ ను ఉచితముగా ఇవ్వాల్సిన పరిస్థితి అన్నీ టెలికాం కంపెనీలకు ఏర్పడింది. బిఎస్ఎన్ఎల్ కూడా ఈ విధముగా 4జి డేటా సర్వీసులు అందించి వాయిస్ కాల్సు ఉచితముగా ఇస్తేనే చేస్తేనే పోటీలో నిలబడటం సాధ్యమవుతుంది. కానీ 4జి డేటా సర్వీసులు అందించేందుకు బిఎస్ఎన్ఎల్ కు ప్రధానమయిన 6 సర్కిల్సు లో ( ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్) అందుకు అవసరమయిన 4జి స్పెక్ట్రమ్ లేదు. మిగతా సర్కిల్సులో 4జి స్పెక్ట్రమ్ వున్నప్పటికి అది నాణ్యత లేని బ్యాండ్ పై ఇవ్వటం జరిగింది. ఈ బ్యాండ్ పై 4 జి సర్వీసులు లాభసాటిగా అందించటం సాధ్యం కాదు. కాబట్టి ప్రభుత్వము తన సొంత సంస్థ అయిన బి ఎస్ ఎన్ ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్ ను నాణ్యమయిన బ్యాండ్ లో ఉచితముగా కేటాయించి పోటీలో నిలబడేందుకు బి ఎస్ ఎన్ ఎల్ కు సహకరించాలి.

**డి) రిలయన్స్ జియోకి అనుచిత రాయితీలివ్వటం విరమించాలి:** రూల్సు ప్రకారం 3 నెలల వరకే ఉచిత ప్లాన్ లను వినియోగదారులకు టెలికాం కంపెనీ ఇయ్యవచ్చు. కానీ రిలయన్స్ జియో ఈ రూల్ ను అతిక్రమించి మొదట 2016

సెప్టెంబరు నుండి డిసెంబరు వరకు "వెల్కం ఆఫర్" పేరుతో ఉచితముగా డేటా మరియు వాయిస్ కాల్సు ను ఇచ్చింది. ఆ తరువాత 2017 జనవరి నుండి మార్చి వరకు మరో మూడు నెలలు ప్లాను పేరును "హ్యాపీ న్యూ ఇయర్" అని పెట్టి , డేటా మరియు వాయిస్ కాల్స్ ను ఉచితముగా అమలు చేస్తున్నది. ఇది అక్రమమయినప్పటికి టిఆర్ఏఐ ఈ విధానాన్ని సమర్ధించింది. ఇంతేగాక రిలయన్స్ జియో తన వ్యాపార ప్రకటనలకు ప్రధానమంత్రి మోడి బొమ్మను వాడుకున్నది. ఇది అక్రమమని తెలిన తరువాత ఇందుకు గాను కేవలం రు.500 పెనాల్టీ విధించి అంతటితో వదిలి పెట్టటం జరిగింది. రిలయన్స్ జియో 4జి స్పెక్ట్రమ్ ను సంపాదించినది కూడా అక్రమ పద్ధతిలోనే. 2010 లో జరిగిన వేలం లో రిలయన్స్ జియో 4జి స్పెక్ట్రమ్ ను తానుగా కొనకుండా ఆ స్పెక్ట్రమ్ ను కొన్న "ఇన్ఫోటెల్ బ్రాడ్ బ్యాండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్" అనే సంస్థ ను సృష్టించి దాని ద్వారా సంపాదించింది. ఈ ఇన్ఫోటెల్ సంస్థ నికర విలువ కేవలం రెండున్నర కోట్ల రూపాయిలే. కానీ అది తన నికర విలువ కన్నా 5000 రెట్లు ఎక్కువగా రు.12847.77 కోట్లు పెట్టి అన్ని సర్కిల్సుకు కలిపి 4 జి స్పెక్ట్రమ్ ను కొన్నది! అయినా ప్రభుత్వము గాని, డి ఓ టి గాని పట్టించుకోలేదు. ఆ తరువాత ఈ వేలం జరిగిన కొద్ది గంటలలోనే ఈ ఇన్ఫోటెల్ కంపెనీని రిలయన్స్ కొని దానికి రిలయన్స్ జియో అని పేరు పెట్టింది. ఈ విధముగా ఇన్ఫోటెల్ ను కొనేందుకు జరుగుతున్న ప్రయత్నాలను కప్పి పుచ్చి, రిలయన్స్ సంస్థ పోటీలో లేదనే భ్రమ ఇతర పోటీదారులలో కల్పించి ఈ విధముగా 4జి స్పెక్ట్రమ్ ను సంపాదించటం అక్రమం. ఈ విధమయిన అనుచిత ప్రయోజనాలు రిలయన్స్ జియో కి ఇవ్వటం ఆపాలని డిమాండ్ చేస్తున్నాం.

**విజ్ఞప్తి**

బిఎస్ఎన్ఎల్ఈయు జిల్లా సెక్రెటరీలు వెంటనే అన్ని యూనియన్లను /అసోసియేషన్లను కలుపుకుని 10.2.2017 నుండి 31.3.2017 వరకు ప్రతి రోజు ఉద్యోగులందరు ఒక గంట అదనముగా పని చేయాలనే పిలుపును, 9.3.2017 న కలెక్టరేట్ల వద్దకు/రాజ్ భవన్ వద్దకు ప్రదర్శనలను జయప్రదముగా అమలు జరపాలని సర్కిల్ యూనియన్ విజ్ఞప్తి చేస్తున్నది.

*అభినందనలతో,*

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్**